31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 25 నవంబర్ 2025 పేజీలు : 8

## మహిళల సర్వతోముఖాభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, నవంబర్ 24 :** మహిళల సర్వతోముఖాభివృద్ధి ప్రజా ప్రభుత్వం లక్ష్యమని, మహిళలను ఉన్నత స్థానంలో నిలుపుతామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కోరుట్ల పట్టణ కేంద్రంలో సోమవారం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్లతో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ మహిళా సంఘాలు నిర్ణయించిన గ్రామ, మండల సమాఖ్య బాధ్యులు చీరల పంపిణీ బాధ్యతను తీసుకొని ప్రతి మహిళకూ చీరలు అందేలా చూడాలన్నారు. మహిళలు ఐక్యంగా ఉండాలనే సందేశంతో చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన వడ్డీని బ్యాంకులకు -2లో





# అన్నదారిలో అడవికి...

# తమ్ముడి మాటతో ఇంటికి!

**-సాయుధ పోరుబాటలో కిషన్జీ**

**-ఆయుధాలు విసర్జించిన సోనూదాదా**

**-అన్నదమ్ములవి రెండు దారులు**

చురకలు ప్రతినిధి ,హైదరాబాద్, నవంబర్, 24 : నిన్నటి వరకు ఆ ఇంటినుండి ఇద్దరూ భారత విప్లవోద్యమ సేనానులు. ఒకరు అమరవీరుడుగా జోహార్లు అందుకుంటే,అదే పార్టీ తమ్ముడిని విప్లవ ద్రోహి అని ప్రకటించి చర్య తీసుకునే ప్రయత్నం చేస్తున్నది. పెద్దపల్లి పోరు బిడ్డ జగిత్యాల జైత్రయాత్ర నుంచి లాల్ గాడ్ వరకు విప్లవాన్ని విస్తరించిన విప్లవ శిఖరం మమతా బెనర్జీ అధికార దాహానికి, రాజ్యం కుట్ర లకు బూటకం ఎన్కౌంటర్ లో అమర త్వం చెందిన మల్లోజు కోటేశ్వరరావు (అలియాస్) కిషన్ జి 14 వ వర్ధంతి నాటికి ఆ పార్టీ ఇద్దరిని రెండు రకాలుగ చూస్తుంది .పొలిట్ బ్యూరోలో చేరిన తర్వాత 20 ఏళ్ల పాటు కీలకంగా వ్యవహరించిన సోనూ దాదా సిద్ధాంత పరంగా లేవనెత్తిన అంశాలపై పార్టీలో చర్చ జరుగుతోంది.రెండు గా చీలిన పార్టీ ఇప్పటికే మూడు బృందాలుగా 400 మందితో కూడిన మావోయిస్టులు లొంగిపోయారు.లొంగిపోతున్న వారిలో మల్లోజుల నిర్ణయానికి మద్దతుగా నిలిచిన వారిలో ఆయుధాలతో కూడిన లొంగుబాటు జరిగింగింది.మల్లోజుల కోటేశ్వర్రావు పార్టీ సిద్ధాంత కర్తగా వ్యవహరించారు.కోటన్న వందలాది మందిని అడవి మార్గంలో బోల్షవిక్ దారిలో నడిపారు.ఆయన తమ్ముడు వేణుగోపాల్ రావు ప్రజాస్వామిక పద్ధతుల్లో ఉద్యమంలో పాల్గొనదానికి సిద్ధమై ఆపార్టీకి దూరమయ్యారు.అన్న అడివికి పంపిస్తే తమ్ముడు ఇంటికి తిరిగి రప్పిస్తున్నారని చెబుతున్నారు

**-కిషన్జీ గురించి**

కిషన్ జీ అసలు పేరు మల్లోజుల కోటేశ్వరరావు. ఇతర పేర్లు కిషన్‌జీ, బిమల్, జయంత్, కోటన్న, మురళి, ప్రదీప్, ప్రహ్లాద్, రామ్‌జీ, శ్రీధర్ మరియు విమల్. విప్లవభావాలకు ప్రభావితమైన ఆయన.. న్యాయ విద్యను పూర్తి చేయకుండానే ఉద్యమంలోకి వెళ్లిపోయారు. సుధీర్ఘకాలం మావోయి స్టు పార్టీలో అగ్రనాయకత్వంలో పని చేశారు.కరీంనగర్ జిల్లా పెద్దపల్లి కిషన్ జీ స్వగ్రామం. స్వాతంత్ర్య సమరయోధులైన మల్లోజుల వెంకటయ్య, మధురమ్మ దంపతులకు 1954 సెప్టెంబర్ 26 న కిషన్ జీ రెండో సంతానంగా జన్మించారు. పదో తరగతి వరకు పెద్దపల్లిలోనే చదివారు. ఎమర్జెన్సీ రోజుల్లో ఇంటర్మీడియెట్ పూర్తిచేశారు. కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కాలేజీలో బీకాం పూర్తి చేశారు. ఆ తర్వాత న్యాయ విద్యాభ్యాసంలో చేరినా పూర్తి చేయలేదు.

**ఉద్యమ ప్రస్థానం.....**

ఎమర్జెన్సీ రోజుల్లో ఇంటర్మీడియెట్ పూర్తిచేసిన ఆయన అప్పటి పీపుల్స్ వార్‌కు విద్యార్థి విభాగమైన రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ -2లో

## మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

**-రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు**

**-మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక పాలసీ రూపకల్పన**

**-18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు నాణ్యమైన చీర పంపిణీ**

**ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి), నవంబర్ 24 :** రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం కల్పిస్తుందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు.సోమవారం పెద్దపల్లి పట్టణంలోని స్వరూప గార్డెన్స్ లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు రవాణా కల్పిస్తే ప్రతిపక్షాలు తట్టుకోలేక పోతున్నాయని, -2లో

### ప్రభుత్వ ఆసుపత్రులపై

## ప్రజలకు నమ్మకం పోతోంది

**-సూది, మందులు, దూది కూడా ఉండ టం లేదు**

**-కేంద్ర నిధులను సరిగా వాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం**

**-అతి త్వరలో జమ్మికుంట రైల్వే స్టేషన్ ఆధునీకరణ**

**-స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తా**

**-కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 24 :** ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పోతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. చాలా ఆసుపత్రుల్లో సూది, మందులు, దూది కూడా అందుబాటులో ఉండటం లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతం కోసం కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వ నేషనల్ హెల్త్ మిషన్ పేరుతో పెద్ద ఎత్తున నిధులను సరిగా వాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈరోజు కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. దాదాపు రూ.కోటి -2లో

# ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పోతోంది

**మొదటి పేజీ తరువాయి...**విలువైన వైద్య పరికరాలను జమ్మికుంట ఆసుపత్రికి అందజేశారు. ఆ సేవలను కలెక్టర్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం రోగులను కలిసి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. డాక్టర్లతో సమావేశమై ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే....ప్రభుత్వ ఆసుపత్రుల్లో ట్రీట్ మెంట్ కోసం వచ్చేది పేదలు, మధ్య తరగతి ప్రజలు మాత్రమే. వాళ్లకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ట్రీట్ మెంట్ చేసుకునే స్థోమత ఉండదు. దీనిని దృష్టిలో ఉంచుకుని నరేంద్రమోదీ ప్రభుత్వ నేషనల్ హెల్త్ మిషన్ పేరుతో ప్రభుత్వ ఆసుపత్రులకు పెద్ద ఎత్తున నిధులిస్తోంది. ప్రజలకు వైద్య సేవల పట్ల భరోసా ఇచ్చేందుకు యత్నిస్తోంది. దురద్రుష్టమేందంటే రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను సరిగా ఉపయోగించడం లేదు. ఆసుపత్రికి వెళితే సూదులు, మందులు, దూది కూడా లేని పరిస్థితి ఏర్పడింది. ప్రజలకు కూడా ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం లేకుండా పోతోంది.ఈ పరిస్థితిపై గతంలో నేను రివ్యూ చేశాను. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వాళ్లు బయటకు వెళ్లకుండా పూర్తిస్థాయిలో సేవలందించాలంటే ఏం చేయాలని అడిగాను. డాక్టర్లు ప్రతిపాదనలు పంపారు. ఆ ప్రతిపాదనల మేరకు నా బర్త్ డే నాడు రూ.4 కోట్ల విలువైన వైద్య పరికరాలను అందించాను. వేములవాడ, జమ్మికుంట, హుజూరాబాద్, హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులకు ఎన్ఎండీసీ సంస్థ సాయంతో ఆధునాతన వైద్య పరికరాలను కొనుగోలు చేసి అందించాం. అందులో భాగంగా జమ్మికుంట సామాజిక వైద్య శాలకు ఈసీజీ మిషన్, అల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషన్, ఆటోక్లేవ్ ఆపరేషన్, డయాథెర్మి మిషన్, అనెస్తీషియా, ఎమర్జెన్సీ రికవరీ ట్రాలీ, సిరంజ్ పంప్ సహా మొత్తం 15 పరికరాలను అందించాను. ఇకపై జమ్మికుంట ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. త్వరలోనే ఎంపీ లాడ్స్ నుండి ఎక్స్ రే మిషన్ ను కూడా అందజేస్తా. దయాచేసి ఆ పరికరాలను రోగుల కోసం వినియోగించుకోవాలి. పట్టించుకోకుంటే మాత్రం వాటిని వాపస్ తీసుకుని పోయి ఇతర చోట్ల అందిస్తా. పేదలు ప్రభుత్వ ఆసుపత్రులను నమ్ముకుని వస్తే...వారికి పైసా భారం లేకుండా చికిత్స చేసి పంపాలని కోరుతున్నా. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల సేవలు నెంబర్ వన్ గా ఉండేలా చూడాలని కోరుతున్నా. దురద్రుష్టం ఏమిటంటే.... కొన్ని చోట్ల అంబులెన్సులు ఇచ్చినా వాడుకోవడం లేదు... అట్లయితే వాపస్ తీసుకుని వేరేవాళ్లకు ఇస్తా. వేములవాడ, కరీంనగర్ ఆసుపత్రుల్లో ఇట్లనే చేస్తే వాటిని వాపస్ చేసి వేరే ఆసుపత్రులకు పంపిన. ఇట్లయితే పేదలకు వైద్య సేవలు అందేది ఎట్లా? ఇది సరికాదు. డాక్టర్లు తమ మైండ్ సెట్ ను మార్చుకోవాలి.చెక్ డ్యాం కూలిపోవడంపై స్పందిస్తూ...చెక్ డ్యామ్ లు ప్రజల కోసం, రైతుల కోసం కాదు. కమీషన్ల కోసం చెక్ డ్యామ్ లను కడుతున్నారు. గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం కూడా బడా కాంట్రాక్టర్లకు బిల్లులు ఆగడం లేదు. కమీషన్లు ఇస్తున్నారు. నాసిరకం పనులు చేస్తున్నారు. ఆ చెక్ డ్యామ్ లు కూలిపోతున్నారు. ప్రణాళిక లేకుండా క్వాలిటీతో పనిలేకుండా చెక్ డ్యామ్ లు నిర్మించారని గత 6 నెలలుగా ఫిర్యాదులు వస్తున్నాయి. పట్టించుకోవడం లేదు. గతంలో సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాలోనూ చెక్ డ్యాంలు కూలిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే చెక్ డ్యాంల కూలిపోవడంపై విచారణ జరపాలి. బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. అట్లాగే కాంట్రాక్టర్ ఆస్తులను సీజ్ చేయాలి. అప్పుడే వాళ్లలో భయం ఉంటుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి కమీషన్లు తప్ప ఇంకోటి పట్టడం లేదు. బీఆర్ఎస్ కు తొత్తులుగా పనిచేసిన వాళ్లకు కూడా పైసలు తీసుకుని మంచి పోస్టింగ్ లు ఇస్తున్నారు. బీఆర్ ఎస్ కూడా ఇది గ్రహించి పైసలిచ్చి పంపిస్తున్నారు. జమ్మికుంటకు స్పోర్ట్ స్టేడియం నిర్మాణం రైల్వే స్టేషన్ ఆధునీకరణకు సంబంధించి ప్రతిపాదనలు రడీ చేస్తున్నారు. త్వరలోనే ఈ రెండు పనులను పూర్తి చేస్తాం.

## మహిళల సర్వతోముఖాభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...** ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందన్నారు. ఆడబిడ్డల ఆశీర్వాదం అన్ని దేవుళ్ళ కంటే ఉన్నత మైందని తెలిపారు. ప్రజాప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిస్తారు. అనంతరం కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చీరల పంపిణీ కార్యక్రమం ద్వారా అర్హులైన మహిళలందరికి చీరలు పంపిణీ చేయాలని కోరారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోని ప్రతి మహిళా ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా అర్హులైన మహిళలందరికి చీరలు అందే విధంగా చూడాలని, పంపిణీ చేయబడిన మహిళల వివరాలను మరియు ఫోటోను మొబైల్ యాప్లో పొందుపర్చాలని తెలిపారు.కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు, ఆర్డీవో జివాకర్ రెడ్డి, డిఆర్డీవో రఘువరన్, తహసీల్దార్ కృష్ణ చైతన్య, ఎంపిడివో రామకృష్ణ, మండల, గ్రామ సమాఖ్య పాల్గొన్నారు.

# అన్న దారిలో అడివికి..తమ్ముడి మాటతో ఇంటికి.!!

**మొదటి పేజీ తరువాయి...** వ్యవస్థాపక సభ్యుడిగా పనిచేశారు. డిగ్రీ పూర్తైన తర్వాత..శ్రీకాకుళం నక్సల్బరీ పోరాటం ప్రభావంతో ఉద్యమంలోకి ప్రవేశించారు. శ్రీకాకుళం ఉద్యమం దెబ్బతిన్న తరువాత ఆంధ్రప్రదేశ్ లో నక్సల్బరీ రాజకీయాలని ప్రారంభించిన కొండపల్లి సీతారామయ్య యువసైన్యాన్ని తయారు చేశారు. అందులో%ో% గణపతితో పాటు, కిషన్ జీ కూడా ముందు వరుసలో ఉన్నారు. శ్రీశ్రీ, చలసాని ప్రసాద్, వరవరరావు, కాళోజీ నారాయణరావు, ప్రొఫెసర్ జయశంకర్, కొండపల్లి సీతారామయ్య, కేజీ సత్యమూర్తిల ఆయనకు మంచి సాన్నిహిత్యం ఏర్పడింది. 1977 ప్రాంతంలో సిపిఐ ఎంఎల్ ఆంధ్రప్రదేశ్ శాఖ కార్యదర్శిగా ప్రహ్లాద పేరుతో కిషన్ జీ పనిచేశారు. 1977 జగిత్యాల జైత్రయాత్రలో బహిరంగ సభలో ప్రసంగించారు. కిషన్ జీ తమ్ముడు మల్లోజుల వేణుగోపాల్ కూడా ఉద్యమంలో ఉన్నారు. వేణుగోపాల్ సోను అలియాస్ భూపతి పేరిట మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులుగాను, దండకారణ్య ఇన్‌చార్జ్‌గానూ కొనసాగారు. ఇటీవల మహారాష్ట్రలోని గడ్చిరోలిలో ఆయన మహారాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో 60 మందితో లొంగిపోయారు.

మల్లోజుల వేణుగోపాల్ కేంద్ర కమిటీలో 28 ఏండ్లు, పొలిట్ బ్యూరోలో 18 ఏండ్లు సభ్యుడిగా ఉన్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఉద్యమం ఎదురొంటున్న వైఫల్యాలకు, భారీ నష్టాలకు నైతిక బాధ్యత వహిస్తూ, యావత్ పార్టీ క్యాడర్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పారు. ఇంతటి నష్టాలకు దారితీసిన నాయకత్వంలో కొనసాగడానికి అనర్హుడిని అని ప్రకటించారు. గతంలో దివంగత ప్రధానకార్యదర్శి కామ్రేడ్ బసవరాజు (నంబాల కేశవరావు) కూడా ప్రభుత్వంతో శాంతి చర్చల ప్రక్రియను ప్రారంభించారని, ఏప్రిల్ 2025 నాటికి ఈ నిర్ణయం అనివార్యమని భావించారని గుర్తు చేశారు.

కేంద్ర నాయకత్వ బాధ్యతలు....

బెంగాల్‌లో 1974లో చారు మజుందార్ మృతి తరువాత పశ్చిమ బెంగాల్‌లో సీపీఐఎంల్ తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొంది. ఆ సమయంలోనే ఉద్యమం దెబ్బతింది. అయితే ఆంధ్రప్రదేశ్, బీహార్, నేటి జార?ండ్, చత్తీస్ గఢ్ లలో మావోయిస్టు ఉద్యమం సాయుధ పోరాట రూపం తీసుకుంది. 1980ల తరువాత ఆదిలాబాద్, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉద్యమం వ్యాప్తికి పనిచేసిన కిషన్ జీ%ో% తరువాత దండకారణ్యంలో ఉద్యమాన్ని తారాస్థాయికి తీసుకు వెళ్లారు. 1986-92 మధ్య నాటి పీపుల్స్‌వార్ పార్టీలో మొదటి తరం నేతలైన కొండపల్లి సీతారామయ్య వంటి వారితో విభేదిస్తూ%ో% గణపతి, పులి అంజన్న, చెరుకూరి రాజ్ కుమార్ ఆలియాస్ ఆజాద్‌లతో పాటు పీపుల్స్ వార్ ను దేశవ్యాప్తంగా విస్తృతం చేసేందుకు విశేష కృషి చేశారు.

జంగల్ మహల్ ఉద్యమం....

1990 మొదట్లో పశ్చిమ బెంగాల్ లోని వివిధ నక్సల్ గ్రూపుల్లోని కేడర్%ో% వారి విభాగాలను విభేదిస్తూ పీపుల్స్ వార్ లో చేరారు. దాంతో నక్సల్బరీ తరువాత బెంగాల్ లో అంతమైన నక్సలైట్ ఉద్యమం మళ్లీ చిగురించింది. నేపాల్ నుంచి ఆంధ్రప్రదేశ్ వరకు రెడ్ కారిడార్ ఏర్పాటు చేసుకోవాలన్న మావోయిస్టు వ్యూహరచనలో భాగంగా కిషన్‌జీ 21 ఏళ్లుగా పశ్చిమబెంగాల్‌లో పార్టీ నిర్మాణాన్ని విస్తరింపజేశారు. జంగల్ మహల్ ఉద్యమంతో లక్షలాది మంది ఆదివాసీలను భూమిపై హక్కుల కోసం ఏకం చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్, దంతెవాడ, జగ్దల్‌పూర్, బీజపూర్, ప్రాంతాలతో పాటు ఒడిశా, మహారాష్ట్రలోని గడ్చిరోలి, చంద్రపూర్, ప్రాంతాల్లో పార్టీ నిర్మాణంలో కిషన్‌జీ వ్యూహ రచనే కీలకంగా పనిచేసింది జార్ఖండ్, బీహార్‌లో పార్టీకి సంబంధించిన క్యాడర్‌ను బలోపేతం చేయటంలో ఆయన ఎత్తుగడలు ఉపకరించాయి. 2005లో పీపుల్స్‌వార్‌ను మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ లో విలీనం చేయటంలోనూ కిషన్‌జీ ప్రధాన భూమిక పోషించారు.

శత్రు నిర్మూలన పేరిట దేశంలో జరిగిన పలు దాడులకు సూత్రధారిగా వ్యవహరించారు. 1997లో పశ్చిమ బెంగాల్ లోని జంగల్ మహల్ ప్రాంతంలో మొదటి సాయుధ దళాన్ని పీపుల్స్‌వార్ ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి పశ్చిమబెంగాల్‌లో కిషన్‌జీ నాయకత్వంలోని పీపుల్స్ వార్ పార్టీ%ో% వామపక్ష ప్రభుత్వానికి కొరకరాని కొయ్యలా మారింది. బెంగాల్ లో కేవలం సాయుధ పోరాటం రూపమే కాకుండా సాధారణ, మధ్య తరగతి ప్రజానీకాన్ని కూడా నాటి వామపక్ష ప్రభుత్వానికి వ్యతిరేకంగా కిషన్ జీ కూడగట్టారు. సింగూరు, నందిగ్రాం లాంటి ఉద్యమాల్లోనూ ప్రజలను సమీకరించడానికి కిషన్ జీ వ్యూహాలు కారణమయ్యాయి. లాల్‌గఢ్ హింస దేశ వ్యాప్తంగా పలువురి దృష్టిని ఆకర్షించి పాలకుల వెన్నులో వణుకు పుట్టించింది. తూర్పు మిడ్నాపూర్ జిల్లాలోని లాల్‌గఢ్‌లో పోలీసు, అధికార యంత్రాంగాన్ని తరిమికొట్టి ఆ ప్రాంతాన్ని విముక్తి ప్రాంతంగా ప్రకటించిన దానిలో మల్లోజుల కీలక పాత్ర పోషించారు. విప్లవపంథాపై ఆయనకు ఎనలేని విశ్వాసం ఉండేది.. ఎక్కడికైనా చొచ్చుకవెళ్లగలిగే చొరవ ఎంతటి పెద్ద టార్గెట్‌నైనా సునాయాసంగా పూర్తిచేయగలిగే సామర్థ్యం కిషన్ జీ సొంతం.. మావోయిస్టు ఉద్యమానికి టెక్నాలజీని కూడా జోడించింది ఆయనే అని చెబుతుంటారు. శాటిలైట్‌ఫోన్లు, ఇంటర్నెట్ వినియోగంలోను మల్లోజులది అందవేసిన చెయ్యి. శాటిలైట్ ఫోన్లద్వారానే మీడియాకు ఫోన్ ఇంటర్వ్యూలు ఇచ్చిన సందర్భాలున్నాయి. ఒకచేత్తో గన్ను, మరోచేత్తో ల్యాప్‌టాప్‌తో తిరిగేవారని ఆయన్ను చూసినవారు చెబుతుంటారు.

పోలిసుల చేతిలో....మరణం

బెంగాల్-జార?ండ్ సరిహద్దుకు సమీపంలోని పశ్చిమ మిడ్నాపూర్ జిల్లాలోని అటవీ ప్రాంతాన్ని చుట్టుముట్టిన సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌లోని 1,000 మందికి పైగా సభ్యుల సహాయంతో కమాండో బెటాలియన్ ఫర్ రిసొల్యూట్ యాక్షన్ (కోబ్రా) ఆపరేషన్‌లో కిషన్‌జీ 24 నవంబర్ 2011న చంపబడ్డాడు . రాత్రి 9:30 గంటల సమయంలో కిషన్‌జీ హత్యకు గురయ్యాడు. మృతదేహాన్ని తర్వాత మాజీ సహచరుడు సోమ మండి మరియు 2009లో బృందం బందీగా ఉంచిన అతింద్రనాథ్ దత్తా అనే పోలీసు అధికారి గుర్తించారు. అరెస్టయిన మావోయిస్టు తెలుగు దీపక్‌ను కూడా మృతదేహం గుర్తింపు కోసం పశ్చిమ మిడ్నాపూర్‌కు తీసుకువచ్చారు. కిషన్‌జీ మృతదేహాన్ని మొదట ఝర్‌గ్రామ్ ఆసుపత్రి మార్చురీకి తీసుకెళ్లారు మరియు పోస్ట్‌మార్టం పరీక్ష కోసం మిడ్నాపూర్ పోలీసు మార్చురీకి తరలించారు.మావోయిస్టు పార్టీ నేత మల్లోజుల కోటేశ్వరరావు ఎలియాస్ కిషన్ జీ ని చంపింది తమ ప్రభుత్వమే అని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ మేనల్లుడు, ఆపార్టీ ఎంపీ అభిషేక్ బెనర్జీ బైట పెట్టారు. కిషన్ జీ మరణానికి తమకు ఎలాంటి సంభంధంలేదన్న మమతా బెనర్జీ..పశ్చిమ మిడ్నాపూర్ జిల్లా బెల్పహారీలో ఓ బహిరంగ సభలో మాట్లాడుతూ అభిషేక్ కిషన్ జీని చంపడం తమ విజయమన్నారు.24 నవంబర్ 2011 న మల్లోజుల కోటేశ్వర్ రావు పోలిసుల చేతిలో మరణించారు. కుటుంబం నుంచి కిషన్‌జీ మేనకోడలు దీపారావు, వరవరరావుతో కలిసి కిషన్ జి మృతదేహాన్ని గుర్తించి స్వగ్రామానికి తీసుకొచ్చారు. తన మేనమామ మృతదేహాన్ని చూసిన తర్వాత, సి ఆర్ పి ఎఫ్ అతనిని భయంకరంగా హింసించిందని దీప ఆరోపించింది. మల్లోజులను పోలీసులే పట్టుకొని తీవ్ర చిత్రహింసలు పెట్టి చంపారని అప్పట్లో ప్రజా సంఘాలు ఆరోపణలు చేశాయి. కానీ ఈ ఆరోపణలను కొట్టి పడేసిన మమతాబెనర్జీ ఆయన ఎన్ కౌంటర్ లోనే చనిపోయారనే వాదనను వినిపించారు.ప్రభుత్వమే కిషన్ జీ ని హత్య చేసినట్టు తేలిందని సీపీఎమ్ అభిప్రాయ పడింది.

# మహిళా సంక్షేమానికి...

**మొదటి పేజీ తరువాయి...**దీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని వీరికి జూబ్లీహిల్స్ మహిళలు కర్రు కాల్చి వాత పెట్టారని మంత్రి తెలిపారు.గత 10 సంవత్సరాల పాలనలో ఎప్పుడైనా వడ్డి లేని రుణాలు అందించాలని ఆలోచన పాలకులకు రాలేదని, మన ప్రభుత్వం 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజ్ ద్వారా వడ్డీ లేకుండా మహిళా సంఘాలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మొదటి ఏడాది వడ్డీ లేని రుణాలు కింద 9 కోట్ల రూపాయలు విడుదల చేసామని, ప్రస్తుత సంవత్సరం మరో 10 కోట్ల రూపాయలు విడుదల చేయబోతున్నామని అన్నారు. 2047 తెలంగాణ రైసింగ్ పాలసీ లో భాగంగా మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ కోటీశ్వరులను చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మహిళల కు ప్రత్యేకంగా పారిశ్రామిక వాడలలో భూముల కేటాయింపుకు ఆలోచన చేస్తున్నామని అన్నారు.పేద కుటుంబంలోని మహిళలు ఇబ్బందులు పడవద్దని 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థిక వ్యవస్థను బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోనే మహిళలకు సారే అందించాలని లక్ష్యంతో నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డు లో పేరు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు పంపిణీ చేస్తామని అన్నారు. పట్టణ ప్రాంతంలోని మహిళలకు వచ్చే సంవత్సరం మహిళా దినోత్సవం సందర్భంగా చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం 2 లక్షల రూపాయల పంట రుణమాఫీ, ఎకరానికి 12,000 పెట్టుబడి సహాయం, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను బాగు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల రూపాయల పెంచామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టామని, రాబోయే 2 సంవత్సరాల కాలంలో ప్రతి పాఠశాల రూపురేఖలు పూర్తిస్థాయిలో మారుస్తామని అన్నారు.యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పెద్దపల్లిలో టాస్క్ రీజినల్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో సిటి స్కాన్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజల సంక్షేమానికి పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు తమ ఆశీర్వాదం అందించాలని అన్నారు. లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ చీరల పంపిణీ మొదటి విడత గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పంపిణీ చేస్తున్నామని అన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

**-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 24 :** విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తానని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రం ఇందిరా భవన్ లో విశ్రాంత ఉద్యోగస్తుల నూతన కార్యవర్గం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి నూతన కార్యవర్గానికి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి విశ్రాంత ఉద్యోగస్తుల సమస్యలు తెలిపారు.విశ్రాంతి ఉద్యోగస్తుల సమస్యలపై సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో విద్యార్థులు నిరుద్యోగ యువత ఉద్యోగస్తులు ఉపాధ్యాయులతో పాటుగా విశ్రాంత ఉద్యోగస్తులు కూడా ప్రధాన పాత్ర పోషించారన్నారు. ఆనాడు సకలజనుల సమ్మెలో భాగంగా యావత్ తెలంగాణ సమాజం రాజకీయాలకతీతంగా ఉద్యమించడం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోని ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలు ఆశించిన ఫలితాలు పొందలేకపోతున్నామన్నారు.మన రాష్ట్రం మనకు ఏర్పడితే మనం స్వరాష్ట్రంలో ఆశయాలు ఆకాంక్షలు హక్కులు సాధించుకునే అవకాశం ఉంటుందని తెలంగాణ రాష్ట్రాన్ని కోరుకోవడం ఆనాడు యూపిఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ రాజకీయంగా ఒడిదుడుకులు ఎదుర్కొన్న గాని ఆంధ్రప్రదేశ్ లో పార్టీ ఉనికి కోల్పోతుందని ఊహించి కూడా తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చటం ప్రధాన బాధ్యతగా భావించి రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీకి దక్కుతుంద న్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి తెలంగాణ ఉద్యమ నాయకుడి గా ఆనాడు 2014లో కేసీఆర్‌కు అవకాశం వచ్చిందన్నారు.దురదృష్టం ఏమిటంటే విద్యార్థులు నిరుద్యోగ యువత వారి సమస్యలు సమస్యలుగానే ఉండిపోవడం ఉద్యోగస్తులు ఉపాధ్యా యుల సమస్యలు కానీ లేక విశ్రాంత ఉద్యోగస్తుల సమస్యలే కానీ సమస్యలు ఆశించిన మేరకు పరిష్కారం పొందలేక పోవడంతోని మార్పు కోరడం జరిగిందన్నారు.ఆ మార్పులు భాగంగా మొన్నటి శాసనసభ ఎన్నికలలో అందరి మద్దతుతోని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం జరిగిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం లో ప్రధాన పాత్ర పోషించింది ఏ విధం గా విద్యార్థులు నిరుద్యోగ యువత ఉద్యోగస్తులు ఉపాధ్యాయులు ఉన్నారని, విశ్రాంతి ఉద్యోగస్తులది కూడా ప్రధాన పాత్ర విశ్రాంత ఉద్యోగస్తుల సమస్యలు వారు జీవితకాలం సేవలు అందించి వారి జీవితం చివరి అంకంలో వారి కుటుంబాన్ని స్థిరపరచుకోవాలని వెల్లడించారు.వారి బాధ్యతలు నిర్వహించుకోవాలనే తలంపుతోని వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఒక విధంగా వారికి లభించాల్సిన హక్కుల న్నారు.సర్వీస్ కాలంలో సేవింగ్స్ గాని సౌకర్యాలు కానీ మీకు లభించాల్సి ఉంటుందన్నారు.గతానికి ఇప్పటికీ వ్యత్యాసం గతంలో మనకు పెన్షన్ నెలలో మొదటిరోజు పొందుతున్నమ న్నారు.బ్యాంక్ ఇన్స్టాల్ మెంట్స్ ఇతర సమస్యలు తలెత్తకుండా గతంలో లాగా ఇబ్బంది కలగకుండా మొదటిరోజు ప్రభుత్వం ఇస్తుందన్నారు.దానితోపాటు మనకు రావలసిన ఏరియేస్ జీవిత కాలం సర్వీస్‌లో ఉండగా సేవింగ్ చేసుకున్నామో రిటైర్మెంట్‌తోని పొందలేక పోతున్నమన్నారు.ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న ఆర్థిక ఇబ్బందులతోని వాయిదాల పద్ధతితోని సమస్యలు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు.పిఆర్సి సర్వీస్ ఉద్యోగసు లకు ఎంత ప్రధానమో విశ్రాంత ఉద్యోగస్తులకు కూడా పిఆర్సి అంతే ప్రధానం అని అన్నారు. పిఆర్సి జాప్యం కావడంతోని మనం ఆశించిన ఫలితం పొందలేకపోతున్న తప్పకుండా పిఆర్సి సాధ్యమైనంత తొందరలో నిర్ణయించే విధంగా కానీ మీకు రావాల్సిన మీ సేవింగ్స్ తరితగతలో వచ్చే విదంగా చేయడంలో కానీ ముఖ్యంగా మీరు కోరుకున్నట్లు ఆరోగ్య భద్రత రాజ్యాం గం కల్పించిన హక్కు అని ఆయన అన్నారు. వైద్య సదుపాయాలకు సంబంధించి ఏ విధంగా నిరుపేద వర్గాలకు ప్రభుత్వం బాధ్యతగా భావిస్తుందో విశ్రాంత ఉద్యోగస్తులకు కూడా ప్రభుత్వం ఆరోగ్య సేవలు అందించడం ప్రధానం అని, సమస్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**-కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**




**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, నవంబర్ 24 :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మెట్ పల్లి లోని అంబేద్కర్ స్టేడియంలో జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అథ్లెటిక్ పోటీలకు సోమవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థి జీవితంలో చాలా కీలకమైనవని,క్రీడల ద్వారా శారీరకంగా ఆరోగ్యంగా ఉండడమే కాకుండా,క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు,ఆత్మవిశ్వాసం పెరుగుతాయ న్నారు.ఇలాంటి పోటీలు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతో ఉపయోగపడతా యని పేర్కొన్నారు.విద్యార్థులు అవకాశం ఉన్నప్పుడల్లా క్రీడల్లో పాల్గొని తమలోని ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. అథ్లెటిక్స్‌లో మంచి భవిష్యత్తు ఉందని, కృషి చేస్తే రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ఫలితాలు సాధించవచ్చున్నారు. క్రీడా మైదానాల్లో వసతుల కల్పన, క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా కృషి చేస్తానన్నారు.ఎమ్మెల్యే ఆటల పోటీలను ప్రారంభించి,వివిధ విభాగాల్లో పాల్గొనే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పోటీలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు,కోచ్‌లు, ఫిజికల్ డైరెక్టర్లను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎలేటి ముత్యంరెడ్డి, ఎంఈఓ చంద్రశేఖర్,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 24 :** ప్రజావాణి కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కార వేదిక అని, ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరిం చాలని అధికారులను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించు కోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలం గా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారా నికి చొరవ చూపాలన్నారు.అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 57 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారు లను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి.రాజగౌడ్, కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ హరిణి,వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షునికి శుభాకాంక్షల వెల్లువ



**చురకలు విలేకరి,జగిత్యాల,నవంబర్ 24 :** జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమితులైన గాజెంగి నందయ్యను పట్టణ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు ముకస్సర్ అలీ నేహాల్, యూత్ నాయకులు రూమన్‌లు పట్టణంలోని ఇందిరా భవన్ లో మర్యాద పూర్వకంగా కలిశారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమితులు కావడం పట్ల శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.

## దివ్యాంగులకు ట్రై సైకిల్,వీల్ చైర్ల అందజేత



**చురకలు విలేకరి, జగిత్యాల,నవంబర్ 24 :** జగిత్యాల శ్రీ సత్యసాయి సమితి ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి 100 జయంతి ఉత్సవాల్లో భాగంగా జిల్లా దివ్యాంగ సంఘ నాయకుల సమక్షంలో ముగ్గురు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, ఒకరికి వీల్ చైర్ ను అందించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి సమితి సభ్యులకు జిల్లా దివ్యాంగ సంఘ నాయకులు లంక దాసరి శ్రీనివాస్, అస్గర్ మహమ్మద్ ఖాన్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన విద్యుత్ శాఖ డిఈ



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 24 :** జగిత్యాల విద్యుత్ శాఖ డిఈగా బాధ్యతలు స్వీకరించిన గంగారం సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, శ్రీరామ్ భిక్షపతి, దుమాల రాజ్ కుమార్, నరేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన కార్యవర్గం



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 24 :** నూతనంగా ఎన్నికైన పెన్షనర్స్ కార్యవర్గ సభ్యులు సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పెన్షనర్లు ఎమ్మెల్యే డా.సంజయ్‌ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 24 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పిం చాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# పంపిణీకి ఇందిరమ్మ చీరలు

**-ఒక్కొక్కరికి ఒక్క చీర మాత్రమే పంపిణీ**
**- చీరలు తీసుకునే ప్రతి మహిళ ఫోటో,వారి సంతకాల సేకరణ చేయ్యల్సిందే**
**- మండలం లో పంచవలసిన చిరలు 8614,ప్రస్తుతం వచ్చిన చిరలు 7214 మాత్రమే**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (24) :** మహిళలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తామన్న ఇందిరమ్మ చీరలు మండల కేంద్రంలోని "సెర్ఫ్"(ఐకేపీ) కార్యాలయా నికి చేరుకున్నాయి. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్,తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ,ఎర్రపుర్,ఇబ్రహింపట్నం, అమ్మకపేట్,ఇబ్రహింపట్నం, కేశాపుర్,కోజన్ కోత్తుర్ 17 గ్రామ పంచాయతీల కార్యలయలకు సంబంధించి 8614 మంది మహిళల కు గాను 7214 మందికి మహిళలకు చీరలు సరఫరా చేయడం జరిగింది.ఈ ఇందిరమ్మ చీరలను సోమవారం నుండి నియెజికవర్గంలో స్థానిక ఎమ్మెల్యేల అధ్వార్యంలో ప్రారంభం అనతరం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ ల్లో "సెర్ప్" ఆధ్వర్యంలో సీఏలు మహిళలకు పంపిణీ చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టనున్నరు.రేషన్ కార్డుకు సంబంధం లేకుండా అందరికీ చీరలు అందేలా చూడాలని ప్రభుత్వ యంత్రాం గం పకడ్బందీగా పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుంది.డిసెంబర్ 09 వరకు పంపిణీ ప్రకియ కోనసాగుతుంది.

**- గ్రామాల్లో ప్రత్యేక మహిళా సంఘాల సమావేశాలు :**

గ్రామాల్లో సీఏల ఆధ్వర్యంలో ప్రత్యేక మహిళా సంఘాల సమావేశాలు నిర్వహించారు.సమావేశాలకు వచ్చిన మహిళల ఫోటోలను సెల్ ఫోన్ లో చిత్రీకరణ చేసి.. వారి నుండి ప్రత్యేకంగా రూపొందించిన ప్రత్యేక పత్రంలో వారి గ్రూప్ పేరు. ఆధార్ కార్డు నెంబర్ తో పాటు తదితర వారి కుటుంబ వివరాలు సమోదు చేసి సంతకాలు తీసుకున్న అనంతరం సదరు మహిళలకు చీరలు అందించనున్నరు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతి మహిళకు రెండు చీరలు ఇస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఒక్కొక్క మహిళకు మాత్రం ఒక్క చీర చొప్పున పంపిణీ చేయనున్నారు. ఒక్కొక్క మహిళకు రెండు చీరలు పంపిణీ చేయాల్సి ఉండగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు. సంవత్సరాల కాలం గడిచింది.ఈ లెక్కన ఇప్పటి వరకు ప్రతి మహిళకు సంవత్సరానికి రెండు చోప్పున ఇప్పటికే నాలుగు చిరలు పంపిణీ కావల్సి ఉంది.ప్రస్తుతం ఒక్క చీర ఇచ్చి మిగిలిన మూడు చీరలు అందించకపోవడం పై మహిళల్లో అసంతృప్తి వ్యక్తమవుతుంది.

**మహిళా సంఘాల ద్వారా చీరల పంపిణీ చేస్తాం**

**ఎ శంకర్ (ఎపియం ఇబ్రహీంపట్నం)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలు ఇప్పటికే మండల కేంద్రానికి చేరుకున్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంపిణీ చేస్తాం. ఇదివరకే మహిళా సంఘాలతో సమావేశాలు నిర్వహించి జాబితా సిద్ధం చేశారు. గ్రామాలలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సిఎలు, సీఆర్పీల ఆధ్వర్యంలో ప్రతి మహిళకు ఒక చీర పంపిణీ జరుగుతుంది.

# క్రైస్తవుల సమస్యలు పరిష్కారంకు కృషి చేస్తా

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 24 :**

క్రైస్తవుల సమస్యలు పరిష్కారం కు కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. జిల్లా యునైటెడ్ క్రిస్టియన్ ఫెలోషిప్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమం సోమవారం జగిత్యాలలో జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ సీ ఎస్ ఐ మిషన్ ఆసుపత్రిలో పేదలకు అందించిన వైద్య సేవలు మరువలేనివి అన్నారు. చర్చి నుండి కమ్యూనిటీ హాల్ వరకు సిసి రోడ్డు మంజూరుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. క్రిస్టియన్ సర్టిఫికెట్ బిసి సి విషయంలో సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు..సివిల్స్ కోచింగ్ విషయంలో సైతం క్రిస్టియన్ మైనార్టీ విద్యార్థులకు న్యాయం జరిగేలా చూస్తా అని అన్నారు.మన మతాన్ని ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవిం చాలని,భారత దేశ సమైక్యతకు అన్ని మతాల వర్గాల ప్రజలు కృషి చేయాల న్నారు.నియోజకవర్గంలో అన్ని మతాల ప్రార్థనా మందిరాల అభివృద్ధి కి నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు. అన్ని ధర్మాలలో చెప్పే నీతి మానవ సేవే మాధవ సేవ అనేది గుర్తెరిగి పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంత కుమారి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కూతురు రాజేశ్,నూతన అధ్యక్షులు, జగిత్యాల సిఎస్ఐ వెస్లీ చర్చ్ పాస్టర్ రెవ.డాక్టర్ ఆర్.జీవ రత్నం,ప్రధాన కార్యదర్శి పాస్టర్ సిల్వన్, ముఖ్య సలహాదారులు బ్రదర్ సతీశ్, సలహా దారులు దయానంద్, బిన్నీ, ప్రభు చరణ్, విఘ్నేశ్, జాకరయ్య, సునంద్, మహేశ్ పాల్గొన్నారు.



# మైనార్టీ స్కూల్ విద్యార్థుల ఆందోళన

**-ఇన్ చార్జి ప్రిన్సిపాల్ బూతులు తిడుతున్నాడని విద్యార్థుల ఆరోపణ**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,నవంబర్ 24 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఖిలాగడ్డ తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు పాఠశాల ఇన్ చార్జి ప్రిన్సిపాల్ రవి మహేంద్ర తమను బూతులు తిడుతూ,కొడుతూన్నాడని సోమ వారం పాఠశాల ముందు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల ఇన్ చార్జి ప్రిన్సిపాల్ రవి మహేంద్ర గత కొన్ని రోజులుగా విద్యార్థులతో బూతులు మాట్లాడుతూ, కొడుతున్నారని,ఇది ఏమిటని విద్యార్థులు ప్రశ్నిస్తే బయటకు రా చూసుకుందా మని మాట్లాడుతూ విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ప్రిన్సిపాల్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.అనంతరం ఈ విషయమై ఇన్ చార్జి ప్రిన్సిపాల్ రవి మహేంద్రను సంప్రదించగా,విద్యార్థులతో బూతులు మాట్లాడటం,కొట్టడం చేయలేదని, విద్యార్థులను కొన్ని విషయాల్లో మందలిస్తే విద్యార్థులు తప్పుగా అర్థం చేసుకున్నారని తెలిపారు.

# నిరాధరిస్తున్న కన్న కొడుకు



**చురకలు విలేకరి,జగిత్యాల,నవంబర్ 24 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముక్కట్రావ్ పేట గ్రామానికి చెందిన ఇండ్ల లచ్చయ్య అనే వృద్ధుడు కన్న కొడుకు రాజేందర్ కన్న తల్లి క్యాన్సర్ తో బాధపడుతున్నా వైద్యం చేయించడం లేదని,కన్న తల్లి దండ్రులను పోషించడం లేదని జిల్లా సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్‌ను అశ్రయించాడు.ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఆ తండ్రి విలేఖరులకు తన గోడు విన్పిస్తూ రోధించాడు.తన స్వార్జిత వ్యవసాయ భూమి ఒక ఎకరం 25 గుంటలు బలవంతంగా కొడుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని,తాము నివాసం ఉంటున్న ఇంటిని తన కోడలు రమ అక్రమంగా తన పేరిట గ్రామ పంచాయతీ లో చేసుకొని ఇంటి నుంచి వెళ్లి పోవాలని వేధింపులకు గురి చేస్తున్నారని,, తన భార్య క్యాన్సర్ చికిత్స కోసం తన పేరిట మిగిలిన 12 గుంటల భూమిని సైతం అమ్మనివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ మేరకు ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేయగా ఆ వృద్ధుని కొడుకు,కోడలుపై వయోవృద్ధుల రక్షణ, పోషణ చట్టం కింద కేసు నమోదు చేశారు.ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,కౌన్సిలింగ్ అధికారి పి.సీ.హన్మంత్ రెడ్డి,కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (24) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకోండ గ్రామంలో సోమవారం సిమెంట్ రోడ్డు నిర్మాణం కోసం నాయకులు స్థానికులతో కలిసి భుమి పుజచేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రుపాయలు 10 లక్షల తో రెండు భాగాలుగా రోడ్డు నిర్మాణం కోసం భుమిపుజ చేసి పనులు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నాయకులు మామిడి సురేష్ రెడ్డి, దోంతుల తుక్కరాం, దోమకొండ చిన్నరాజన్న, గుజ్జెరి ప్రకాష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సత్య సాయి చూపిన మార్గం ఆనందదాయకం

**-ఘనంగా ముగిసిన సత్య సాయి శత జయంతి వేడుకలు**

**-అలరించిన మహావాది సోదరుల సంగీత విభావరి**





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 24 :** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా భక్తులకు చూపిన మార్గం ఆనందదాయకమని, ప్రతి ఒక్కరూ ప్రేమతో జీవించాలని ఆయన కోరుకునే వారని మంథని సత్య సాయిబాబా సేవా ట్రస్ట్ అధ్యక్షులు బ్రహ్మశ్రీ గంగా రాధా కిషన్ అన్నారు.ఆదివారం శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ముగింపు సందర్భంగా సంగీత విభావ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబా శతా బాబా శత జయంతి ఉత్సవాల్లో భక్తులు విశేష సంఖ్యలో స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందం ఇచ్చిందన్నారు.సంగీత సంగీత విభావరి కార్యక్రమంలో గాయకులుగా మహావాది సుధీర్,విజయ్ సోదరులు ఆలపించిన భక్తి గీతాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయని ఆయన పేర్కొన్నారు.చివరి రోజున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని, నిరుపేదలకు దుస్తులు, మందులు అందచేసినట్లు ఆయన తెలిపారు.

**అలరించిన మహావాది సోదరుల భక్తి గీతాలు**

శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి ఆలయంలో నిర్వహించిన సంగీత విభావరి కార్యక్రమంలో ప్రముఖ క్రికెట్ కామెంటేటర్లు, క్రీడా విశ్లేషకులు మహావాది సుధీర్, విజయ్ సోదరులు ఆలపించిన భక్తి గీతాలు భక్తులను ఎంతో ఆకట్టుకుంది. గాయకులుగా వారు పాడిన హిందీ, తెలుగు భక్తి పాటలు భక్తులను మంత్రముగ్ధులను చేసింది. ముఖ్యంగా ప్రముఖ గాయకుడు స్వర్గీయ కిషోర్ కుమార్ ఆలపించిన భక్తి పాటలు వీరు ఎంతో మధురంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండా శంకర్, అష్టదని గంగాధర్, రామడుగు మారుతి, మేడగోని రాజమౌళి గౌడ్, యజ్ఞంభట్ల లక్ష్మీరాజం, నల్లగొండ శ్రీనివాస్, అవధానుల శ్రీనివాస్, రామడుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# యశోద హాస్పిటల్‌లో అరుదైన సర్జరీ విజయవంతం

**-డాక్టర్ విశాల్ కంటే చే ఆర్ఎస్ఓవి రప్చర్ విత్ సీవియర్ అయోటిక్ రిగాజిగేషన్ సర్జరీ**



**చురకలు ప్రతినిధి,హనుమకొండ, నవంబర్ 24 :** ప్రముఖ యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ లో అరుదైన సర్జరీ విజయవంతమైందని హార్ట్ అండ్ లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ కార్డియోథొరాసిక్, మినిమల్లీ ఇన్వాసివ్ సర్జన్ డాక్టర్ విశాల్ కంటే తెలిపారు.హనుమకొండ లోని యశోద హాస్పిటల్ బ్రాంచ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ విశాల్ కంటే మాట్లాడుతూ వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అమీన్‌పేట గ్రామానికి చెందిన బద్రు తీవ్రమైన శ్వాస గుండె వైఫల్య లక్షణాలతో తమను సంప్రదించాడని పలు వైద్య పరీక్షలు నిర్వహించగా గుండె కండరాల లో వాళ్ళు చీలిపోయిందని తేలింది అన్నారు.వెంటనే యశోదలో ఉన్న నిష్ణాతులైన వైద్య బృందం ఆధ్వర్యంలో తాము ప్రపంచంలోనే చాలా అరుదైన శాస్త్ర చికిత్స ఆర్ఎస్ఓవి రప్చర్ విత్ సివియర్ అయోటిక్ రిగాజిగేషన్ సర్జరీ విజయవంతంగా పూర్తి చేశారు.రోగి అతి తక్కువ సమయంలోనే కోలుకొని వ్యవసాయ పనులు సైతం చేస్తున్నారని తెలిపారు. రోగి బద్రు మాట్లాడుతూ గుండె తీవ్ర సమస్యతో బాధపడుతూ వరంగల్,ఖమ్మం,హైదరాబాద్ జిల్లాలో పలు ఆసుపత్రిలో సంప్రదించిన లాభం లేకపోవడంతో తెలిసిన వారి ద్వారా యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ లో సంప్రదించగానే వారు వెంటనే స్పందించి మంచి వైద్యం అందించి ఓపెన్ హార్ట్ సర్జరీ నిర్వహించి పూర్తి ఆరోగ్య వంతుడిగా మార్చారాని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.ప్రస్తుతం పూర్తిగా కోలుకొని నా వ్యవసాయ పనులు కూడా నేను చేసుకుంటున్నాను.

# ప్రజా ఆశీర్వాదం కాంగ్రెస్ కే : కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్

**-ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశానికి హాజరైన ప్రణవ్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 24 :** కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని,స్వచ్ఛందంగా లబ్ధిదారులు గృహ ప్రవేశాలకు కుటుంబసభ్యుడిగా పిలవడం చూస్తుంటే ఇళ్ళు వారి జీవితంలో ఎంత ముఖ్యమైన అంశం అన్నది అర్థం చేసుకోవచ్చని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం జమ్మికుంట మండల పరిధి లోని గండ్రపల్లి లో పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాల కార్యక్ర మానికి ఆయన హాజరయ్యారు.భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పూలమాలలతో, కోలాటాలతో ప్రణవ్‌కు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా అక్కడ పండగ వాతావరణం నెలకొంది. మొదటి విడతలో 3500ఇళ్లు నియోజకవర్గానికి మంజూరు చేస్తే, మరో విడతలో మరిన్ని ఇళ్లు కేటాయిస్తామని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇళ్లు రాగా, మళ్లీ పదేళ్ల తరువాత కాంగ్రెస్సే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాల్లు, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం,మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్,ఎన్ఎస్యూఐ, యువజన విభాగం,మైనారిటీ,ఇతర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను దీవించండి : ప్రణవ్**

ప్రజల సంక్షేమానికి ముందు వరుసలో ఉండే కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వానికి అండగా ఉండాలని, రాబోయే స్థానిక పోరులో కాంగ్రెస్ అభ్యర్థులను దీవించాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు. దేశంలో ఎవ్వరూ ఇవ్వని విధంగా సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరా మహిళా శక్తి ద్వారా చీరల పంపిణీ కార్యక్రమం, రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం లాంటి ప్రజా ఆమోదిత పథకాలను ప్రవేశపెట్టామని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు దారులను గెలిపిస్తే మరింత అభివృద్ధిలో సంక్షేమంలో ముందుకు వెళ్లే అవకాశం ఉందని అన్నారు.

## నల్లా కనెక్షన్లపై పెనాల్టీ విధించడం ఉపసంహరించుకోవాలి

**-ఎంఐఎం నేత అన్నేమల్ల సురేష్ విజ్ఞప్తి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 24 :** మునిసిపల్ కార్పొరేషన్ కరీంనగర్ గృహ నల్ కనెక్షన్లు, అనధికారిక కమర్షియల్ కనెక్షన్లు, డూప్లికేట్ కనెక్షన్లను గుర్తించే ఉద్దేశంతో డోర్-టు-డోర్ ట్యాప్ కనెక్షన్ సర్వే నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ సర్వేలో భాగంగా గృహ కమర్షియల్ కనెక్షన్లపై వేల రూపాయల వరకు అత్యధిక పెనాల్టీలు విధిస్తున్నట్లు ప్రజలు నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి.సాధారణ కుటుంబాలు, పేద మరియు మధ్యతరగతి ప్రజలు ఇలాంటి భారీ పెనాల్టీలను భరించలేని పరిస్థితి ఉంది. గృహ కనెక్షన్లు అవసరాల దృష్ట్యా మాత్రమే తీసుకున్నవే గనుక, ఇంత ఎక్కువ మొత్తంలో జరిమానా విధించడం ప్రజలకు భారంగా మారుతోంది.ఈ నేపథ్యంలో, నేను కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కి వినతిగా కోరుతున్నది ఏమనగా గృహ నల్ కనెక్షన్లపై వేల రూపాయల భారీ పెనాల్టీలను మాఫీ చేయాలని,పెనాల్టీ విధించే బదులుగా, గృహ కనెక్షన్లను కొత్త నల్ కనెక్షన్ ఫీజు ఆధారంగా రెగ్యులరైజ్ చేసే అవకాశం ఇవ్వాలని,రెగ్యులరైజేషన్ ప్రక్రియను సాధారణ ప్రజలకు ఇబ్బంది లేకుండా సులభతరం చేయాలని కోరడమైనది.ఈ నిర్ణయం వేలాది కుటుంబాలకు ఉపశమనం కలిగించి, అనవసర ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది.

## పెద్దపల్లి జిల్లా విద్యాశాఖాధికారిగా జి.శారద



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి) నవంబర్ 24 :** పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అధికారిగా జి.శారద నియమితులయ్యారు.జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ప్రస్తుతం అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న జి.శారదకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు డాక్టర్ ఇ.నవీన్ నికోలస్ ఈ మేరకు సోమవారం మధ్యాహ్నం పూర్తి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.గతంలో ఇక్కడ ఎఫ్.ఏ.సి డి.ఇ.ఓగా పనిచేసిన డి.మాధవి దీర్ఘకాలిక సెలవులో వెళ్లిన విషయం విదితమే.

## రాజన్నపేట గ్రామంలో రోడ్డు ప్రమాదం, ఒకరు మృతి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 24 :** ఎల్లారెడ్డిపేట మండలం కిష్ట నాయక్ తండాకు చెందిన శివరాత్రి ప్రవీణ్, ( 25 ) ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.కిష్టు నాయక్ తండాకు చెందిన శివరాత్రి భాగ్య అను ఆమె ఇచ్చిన దరఖాస్తు ఏమనగా ఫిర్యాదికి ముగ్గురు కొడుకులు సంతానం కాగా అందులో రెండవ సంతాన మైన ప్రవీణ్ సోమవారం తేదీ 23 -11-2025 రోజున ఫిర్యాది సోమవారంసొంత చెల్లి కూతురు వివాహం పదిర గ్రామంలో ఉండగా ఫిర్యాది, ఫిర్యాది కుటుంబ సభ్యులందరూ పదిర గ్రామానికి వెళ్ళినారు. అదే రోజు రాత్రి 10 గంటలకు శివరాత్రి ప్రవీణ్ వారి బంధువుల గ్లామర్ బండి దానిపై రాజన్నపేట గ్రామంలో తన స్నేహితుడైన గణేష్ పెల్లి భరత్ ఉండగా బండిపై రాజన్నపేట కి వెళ్ళినాడు. తేదీ 24 11 2025 రోజున ఉదయం 7:30 గంటలకు రాజన్నపేట గ్రామంలోని కారంగుల విటల్ రెడ్డి పత్తి చేను వద్ద శివరాత్రి ప్రవీణ్ బండి పైనుంచి పడి ఉన్నాడని కుటుంబ సభ్యులకు తెలవగా వారు వెళ్లి చూడగా చనిపోయి ఉన్నాడు. శివరాత్రి ప్రవీణ్ తన స్నేహితుని పెల్లి భరత్ కోసం రాజన్నపేట కి వెళ్లి తిరిగి పదిరకు వస్తున్న క్రమంలో రాత్రి సమయంలో ప్రవీణ్ నడుపుతున్న బండి అదుపు తప్పి విటల్ రెడ్డి పత్తి చేను వద్ద కట్టెలపై పడి చనిపోయినాడు అని దరఖాస్తుపై ఎల్లారెడ్డిపేట ఎస్సై కే రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# కొత్తగట్టు "మత్స్య గిరీంద్రునికి" భారీగా విరాళాలు

**-రాజగోపుర నిర్మాణానికి విరాళాలు ఇచ్చిన ఇనకొండ బుచ్చిరెడ్డి, గోపు శ్రీనివాస్ రెడ్డి, గోపు శ్రీధర్ రెడ్డి సోదరులు**



**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్) :** శంకరపట్నం మండలం కొత్తగట్టు గుట్టపై కొలువు దీరిన శ్రీ మత్స్య గిరింద్ర దేవాలయ రాజగోపుర నిర్మాణానికి దాతలు భారీ విరాళాన్ని సోమవారం ఇచ్చారు. కొత్తగట్టు గ్రామానికి చెందిన గోపు వెంకట నరసింహా రెడ్డి కుమారుడు గోపు శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి సోదరులు రూ.5,11,116 విరాళాన్ని, అలాగే ఇనకొండ మల్లమ్మ మచ్చయ్య దంపతుల కుమారుడు ఇనకొండ బుచ్చిరెడ్డి తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.1,00,116 భారీ విరాళాన్ని ఆలయానికి అందించారు. దాతలు ఇచ్చిన నిధులతో రాజగోపురాన్ని అభివృద్ధి చేస్తామని ఆలయ కమిటీ ప్రకటించింది. ఈ సందర్భంగా దాతలు గోపు శ్రీనివాసరెడ్డి , గోపు శ్రీధర్ రెడ్డి, ఇనకొండ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో ఎంతో విశిష్టత కలిగిన దేవాలయం కొత్తగట్టు మత్స్య గిరింద్ర స్వామి దేవాలయం అని అన్నారు. ఇది ఎంతో ప్రాచీనమైనదని, ఈ ప్రాంతంలో చేప ఆకారంలో విష్ణుమూర్తి కొలువుదీరిన ఏకైక ఆలయమని అన్నారు. ఈ ప్రాంతంలో ఎంతోమంది భక్తులకు మత్స్య గిరింద్ర స్వామి ఇలవేల్పుగా ఉన్నారని తెలిపారు. కోరిన కోరికలు నెరవేరుతాయనే నమ్మకం విశ్వాసం భక్తుల్లో ఉన్నాయని వారన్నారు. పురాతన దేవాలయాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత భక్తులపై, ప్రభుత్వంపై, అలాగే ఆలయ కమిటీపై అర్చకులపై ఉందన్నారు.పచ్చని పొలాల మధ్య, కరీంనగర్ వరంగల్ నేషనల్ హైవే పక్కన ప్రకృతి రమణీయత మధ్య కొండపై ఆలయం ఉందని, ప్రతి ఒక్కరూ దర్శించుకోవాల్సిన దేవాలయం అని అన్నారు. భవిష్యత్తులోనూ భక్తుల సౌకర్యార్థం సౌకర్యాల కల్పనకు, అభివృద్ధికి తమవంత కృషి చేస్తామని, భక్తులు కూడా సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. దేవాలయానికి విరాళాలు ఇచ్చిన గోపు శ్రీనివాస్ రెడ్డి, గోపు శ్రీధర్ రెడ్డి, ఇనగంటి బుచ్చిరెడ్డి లను గ్రామస్తులు ఆలయ కమిటీ కార్యవర్గం, అర్చకులు, స్వచ్ఛంద సేవకుడు రొంటాల సురేందర్ రెడ్డి, అభినందిస్తున్నారు.



# రైస్ మిల్లర్లు వెంటనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి, పంజాలశ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్,** కరీంనగర్ జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లర్లు కొనుగోలు చేయాలని,రైతులను ఇబ్బంది పెడుతున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్‌కి సిపిఐ జిల్లా కార్య దర్శి పంజాల శ్రీనివాస్ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శిపంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సీజన్లో రైతులు పండించిన వరి పంట దిగుబడి రాక అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారని చేతికి వచ్చిన పంటను విక్రయిస్తారని రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తే రైస్ మిల్లర్లు కొనుగోలు చేయకుండా ఇబ్బందులు పెడుతు న్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.రైస్ మిల్లర్లు వరి కొనమంటే ప్రభుత్వం కేటాయించిన కోటా అయిపోయిందని సాకులు చెబుతున్నారని జిల్లా వ్యాప్తంగా ఐదు రోజులుగా మిల్లర్లు అనేక చోట్ల కొనుగోలు నిలిపివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నూక,నల్ల గింజలు ఉన్నాయని పేరుతో బస్తాకు కిలో కటింగ్ పోను లోడ్ బస్తాలకు 4 నుండి 5 బస్తాలు కటింగ్ చేస్తున్నారని దీనివల్ల రైతన్న తీవ్రంగా నష్టపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా అధికారులు వెంటనే కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్లు కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని వారు జాయింట్ కలెక్టర్ ను కోరారు.స్పందించిన జాయింట్ కలెక్టర్ వెంటనే సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ వినతి పత్రం సమర్పణలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే స్వామి, కే.సురేందర్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, ఉమ్మెంత్తల రవీందర్ రెడ్డి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను వేధిస్తే షీ టీంకు సమాచారం ఇవ్వాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 24 :** మహిళలను వేధిస్తే షీ టీంకు వెంటనే సమాచారం ఇవ్వాలని షీ టీం ఇన్చార్జి స్నేహలత అన్నారు. రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జి ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో సుల్తానాబాద్, స్వప్న కాలనీ లోని ఇండియన్ పబ్లిక్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్,ఎవరైనా చెడుగా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని, మరియు వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి



పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ మరియు ,హెడ్ మాస్టర్ సంజీవ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడు గ్రామాల్లో ఇందిరమ్మ గృహాలు నిర్మాణం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 24 :** కమాన్‌పూర్ మండలంలోని మూడు గ్రామాల్లో ఇందిరమ్మ గృహాల పనులు కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా రొంపిగుంట గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద 208 ఇందిరమ గృహాలు మంజూరయ్యాయి. అలాగే గొల్లపల్లిలో 24 గృహాలు మంజూరయ్యాయి.నాగారం లో 9 ఇందిరమ్మ గృహాలు మంజూరి అయ్యాయి. పైలట్ ప్రాజెక్టు కింద రొంపిగుంటలో మంజూరైన 208 గృహాల్లో లబ్ధిదారుల నిర్లక్ష్యంతో వారు నిర్మించిక పోవడంతో 125 ఇందిరమ్మ గృహాలు పెద్దయ్యాయి.ఈ 125 మంది లబ్ధిదారులకు మంజూరి అయ్యి 9 నెలలైనా లబ్ధిదారులు నిర్మించకపోవడంతో జిల్లా కలెక్టర్ మంజూరి రద్దు చేశారు.ప్రస్తుతం 62 గృహాలు పనులు కొనసాగుతున్నాయి ఇందులో భాగంగా బేస్మెంట్ 16 సజ్జల లెవెల్ 11 గృహాలు స్లాబ్ 33 గృహాలు రెండు గృహాలు పూర్తయ్యాయి. అలాగే గొల్లపల్లెలో 24 ఇందిరమ్మ గృహాల్లో 15 బేస్మెంట్ వరకు పనులు అలాగే నాగారం గ్రామంలో 9 గృహాలకు గాను ఒక ఇందిరమ్మ గృహం బేస్మెంట్ వరకు కొనసాగుతున్నాయి. త్వరలోనే గృహాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని హౌసింగ్ ఏఈ నిఖిత తెలియజేశారు.ఇందిరమ్మ గృహాల పనులు పూర్తి చేసేలా చూస్తున్నాను. హౌసింగ్ ఏఈ నికిత. కమాన్ పూర్ మండలంలోని గ్రామంలో మంజూరైన ఇందిరమ గృహాల పనులు రోజువారీగా చూడడం జరుగుతుందని లబ్ధిదారుల అలసత్వం లేకుండా వెంటవెంటనే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పూర్తిచేయాలని లబ్ధిదారులను చెప్పడం జరుగుతుందని పేర్కొన్నారు.

## దళిత క్రైస్తవులకు సామాజిక న్యాయం అవసరం

**-ఏఐసీఎఫ్ జాతీయ కోఆర్డినేటర్ గద్దపాటి విజయ రాజు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని,) నవంబర్ 24 :** దళిత క్రైస్తవులకు సామాజిక న్యాయం అవసరం అని దానికోసం పది లక్షల గొంతులు ఏకమవ్వాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జాతీయ కోఆర్డినేటర్ గద్దపాటి విజయరాజు కోరారు. సోమవారం మంథని పట్టణంలోని శ్రీపాదకాలని సీయోను చర్చిలో నిర్వాహకులు అంకరి కుమార్, పల్లె శాంతిరాజ్ ఆధ్వర్యంలో క్రైస్తవ నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం క్రైస్తవ నాయకులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ స్థాపకుడు నేషనల్ కోఆర్డినేటర్ గద్దపాటి విజయ రాజు మాట్లాడుతూ రాజు మాట్లాడుతూ 2007లో జస్టిస్ రంగనాథమిశ్రా కమిషన్ నివేదిక ప్రకారంగా దళిత నేపథ్యంలో ఉన్న క్రైస్తవులకు ఎస్సీ హెూదాను బేషరతుగా కల్పించాలని అన్నారు. మతానికి కులానికి లంక పెట్టి చూడడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జస్టిస్ బాలకృష్ణ కమిటీని వేసి కాలయాపన చేస్తుండడం వల్ల దళిత క్రైస్తవులకు నష్టం జరుగుతుందని తెలిపారు. దేశ శ్రేయస్సు దృష్ట్యా రాజకీయాలలో దళిత క్రైస్తవ యువకులు చురుకుగా పాల్గొనాలని కోరారు. దళిత క్రైస్తవులకు అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు దళిత క్రైస్తవులకు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. 75 సంవత్సరాలుగా రాజ్యమే రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడటం ప్రపంచ చరిత్రలో మరెక్కడా లేదు, కేవలం ఇండియాలోనే ఈ విధంగా జరుగుతుందన్నారు. రాజ్యాంగం యస్.సి. లకు సమానంగా హక్కులు, అవకాశాలు కల్పించాలని సూచిస్తుంది కానీ మతం ఆధారంగా యస్.సి. లకు హక్కులు అవకాశాలు తృణీకరించబడటం రాజ్యాంగ ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమీషన్ నివేదిక ఆధారంగా దళిత క్రైస్తవులకు యస్.సి. హెూదా కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం, జస్టిస్ కే.జి. బాలకృష్ణన్ కమిటీ వేసి కాలయాపన చేస్తుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం క్రైస్తవుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని. దళిత క్రైస్తవులపై దాడులను కూడా నివారించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు.సబ్ కా సాథ్,సబ్ కా వికాస్,సబ్ కా విశ్వాస్ అనే ప్రధాని నినాదం కేవలం మాటలకే పరిమితమయ్యిం దన్నారు,దళిత క్రైస్తవులకు న్యాయం జరిగించుట ద్వారా మాత్రమే సమసమాజ వికాసం జరుగుతుందని కేంద్రం గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐసిఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ శాంతి కుమార్,మిల్లర్ మూన్,అహరోన్,డేవిడ్ మార్క్,మేకల మల్లేశం,ఎలీషా,జాన్ పాల్,శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 24:** తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలం నేరేళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన వడ్లను ఎలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. జిల్లా కలెక్టర్, సివిల్ సప్లయ్ అధికారులు ఎప్పటి కప్పుడు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సన్న వడ్ల కొనుగోలు కూడా జరుగుతుందని, రైతులకు ప్రభుత్వం బోనస్ అందజేస్తుందని పేర్కొన్నారు. రైతులు మిల్లర్లతో మాట్లాడుకోవాలని ఎవరు చెప్పినా అది తగదని, మిల్లర్లతో మాట్లాడే బాధ్యత అధికారుల దేనని, రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుకు సమిష్టిగా కృషి చేయాలి

**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 24 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు సమిష్టిగా కృషి చేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సోమవారం జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ధర్మపురి నియోజకవర్గ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి నాయకులంతా కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల వారీగా పార్టీ పరిస్థితి, అభ్యర్థుల విజయానికి తీసుకోవాల్సిన చర్యలు చర్చించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధించాలంటే నాయకులంతా ఐక్యంగా పనిచేయాలని కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. పార్టీలోని సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకరావాలని కోరారు. బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే బాధ్యత ప్రతి నాయకుడిపైనా ఉందని, ప్రతి గ్రామంలో నాయకులు తదుపరి కార్యాచరణపై సిద్ధంగా ఉండాలని సూచించారు. గ్రామపంచాయతీల ఓటర్ల తుది జాబితా విడుదల సమయంలో పొరపాటుగా తొలగించిన ఓట్లను గుర్తించి అధికారులకు తెలిపేలా పార్టీ నాయకులు పనిచేయాలని సూచించారు. ప్రజల్లో బీఆర్ఎస్పై నమ్మకం ప్రజల్లో ఇంకా బీఆర్ఎస్పై ప్రగాఢమైన నమ్మకం ఉందని, నాయకులు ఇప్పుడు నుండే ప్రజల్లోకి వెళ్ళి మమేకత పెంచుకోవాలని తెలిపారు. పార్టీ నాయకులంతా ఎలాంటి తారతమ్య భేదాలు లేకుండా కలిసికట్టుగా నడవాలని ఆయన సూచించారు. బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు గడపగడపకు వివరించాలని ఆయన సూచించారు. విభిన్న అంశాలపై దృష్టి కేంద్రం అధికార కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని హామీలను అమలు చేయడంలో విఫలమైన విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం పథకాలు వంటి అంశాలను ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించండి

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, నవంబర్ 24 :** నిరుపేదలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు కృషి చేయాలని వైద్యం కోసం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉన్నామని కేంద్ర హోమ్ శాఖా సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. సోమవారం అయన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి హుజురాబాద్ ప్రాంతీయ వైద్యశాలను, అలాగే జమ్మికుంట ప్రభుత్వ సివిల్ వైద్యశాలలో సి ఎస్ ఆర్ పథకం కింద అందజేసిన ఆధునిక వైద్య పరికరాలను ఆయన ప్రారంభించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని అయన వైద్యులను సిబ్బందిని ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ.. హుజురాబాద్, జమ్మికుంట ప్రభుత్వ దవాఖానల్లోనే అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని, వైద్య పరికరాలు ఉపయో గించుకోవాలని కోరారు. అవసరమైతే తప్ప రోగులను కరీంనగర్, హనుమకొండ ఆసుపత్రులకు సిఫార్సు చేయొద్దని సూచించారు. ఒకవేళ వైద్యులు పరికరాలు ఉపయోగించుకుంటే వాటిని వాపస్ తీసుకువెళ్తామని ఆయన వైద్యులను, సిబ్బందిని సున్నితంగా హెచ్చరించారు. గతంలో ఐసియూ సౌకర్యాలున్న అంబులెన్స్ కూడా ఇచ్చామని, దాన్నికూడా ఉపయోగించుకోవాలని లేకుంటే దాన్ని కూడా తీసుకుని వేరేప్రాంతానికి కేటాయిస్తామన్నారు. వైద్యులు, సిబ్బంది అంకిత భావంతో రోగులకు సేవలందించాలని కోరారు. ప్రభుత్వ వైద్యం మీద నమ్మకం పోతోందని, రోగులకు కావాల్సిన ఇంజక్షన్లు, మందులు, కాటన్ ప్రభుత్వాసుపత్రుల్లో ఉండడం లేదని అయన ఆవేదన వ్యక్తం చేసారు. రోగులకు విశ్వాసం ఉన్నప్పుడే ఆసుపత్రులకు వస్తారని, విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. గతంలో తన జన్మదినం సందర్భంగా రూ. 4 కోట్ల విలువైన పరికరాలు కూడా అందించానని బండి సంజయ్ గుర్తు చేసారు. విద్యార్థులకు పరీక్ష ఫీజులు చెల్లించామని, వాటర్ ప్లాంట్లు ఇచ్చామని, ఫర్నిచర్, కంప్యూటర్లు, లాప్ టాప్‌లు అందించామని తెలిపారు. వేములవాడ, హుజురాబాద్, జమ్మికుంట, హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులకు ఐదుకోట్ల ఎన్ ఎం డి సి నిధులు ఇచ్చామని వెల్లడించారు ఈసిజి, అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్, అనేస్తేషియా, ఇతర ఎమర్జెన్సీ పరికరాలు ఇస్తున్నామన్నారు. జమ్మికుంటలో పోస్ట్ మార్టం గది కూడా నిర్మిస్తామన్నారు. ఫ్రీజర్ కూడా ఇచ్చామని, ఎక్స్ రే మిషన్ కూడా త్వరలోనే ఇస్తామన్నారు. గతంలో వేములవాడ కు అత్యంత విలువైన అన్ని సౌకర్యాలు కలిగిన ఆధునిక అంబులన్స్ ఇచ్చామని దాన్ని కేవలం ప్రధాని నరేంద్ర మోడీ బొమ్మ ఉందని వాడుకోలేదని, దాన్ని వాపస్ తెచ్చి వేరే ప్రాంతంలో వాడుతున్నామని తెలిపారు. అంబులెన్స్ లో సిమెంట్ బస్తాలు, ఇసుక బస్తాలు తరలించేందుకు వాడుకోవడం దారుణమన్నారు. రోగులు ఆరోగ్యాంగా బయటకు వెళ్ళాలని, ప్రభుత్వ ఆసుపత్రులు టాప్ లెవెల్లో ఉండాలని, కసితో పనిచేయాలని అయన వైద్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, వైద్యాధికారులు, సిబ్బంది, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## రక్తదాన శిబిరం



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 24 :** ధర్మపురి బిజెపి యువ నాయకులు నల్లవెల్లి సృజన్ రెడ్డి జన్మదిన సందర్భంగా సోమవారం ధర్మపురి పట్టణంలోని స్థానికప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పేషెంట్లకు పండ్ల పంపిణీ, బ్లడ్ డొనేషన్ కార్యక్రమం నిర్వహించారు. బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో 50 మంది యువత పాల్గొని బ్లడ్ డొనేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు కుమ్మరి తిరుపతి, గాజు భాస్కర్, జిల్లా కార్యదర్శి, బెజ్జరాపు లవన్, పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుమందస్ సత్య నారాయణ, సుంకు మధు సుధాన్ ఠాగూర్ రాకేష్, అనందాస్ నవీన్, కళాకోట రాజు, శ్యామ్ రావు నాగులు కమెరా ప్రభాకర్, రంగు శ్రీధర్, ఉయ్యాల వెంకటేష్, సింగం శంకర్, బొమ్మకంటి పోషమల్లు, సిర్ప సంతోష్, కూరగాయల సంతోష్, మొగిలి మల్లేష్ నీలం కేశవరెడ్డి, వెలుగొండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ మండలంలో జిపి రిజర్వేషన్ల కరారు

**చురకలు, విలేఖరి,వెల్గటూర్, నవంబర్ 24 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం లో గ్రామ పంచాయి తీల రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి కావడంతో సోమవారం అధికా రులు రాజ పత్రము విడుదల చేశారు. వెల్గటూర్ బీసీ మహిళ, రాజక్కపల్లె జనరల్,కుమ్మరిపల్లె జనరల్ మహిళ,కోటిలింగాల జనరల్, కప్పరావుపేట జనరల్, శాఖపూర్ జనరల్ మహిళ,పాషి గామ జనరల్ మహిళ, స్థంభం పల్లి ఎస్సీ జనరల్, బీరుసాని బీసీ జనరల్, జగదేవుపేట ఎస్సీ జనరల్, మొక్కట్రావుపేట జన రల్,మత్తునూర్ ఎస్సీ మహిళ, రాంనూర్ ఎస్సీ జనరల్, చెగ్యం ఎస్సీ మహిళ,తాల్లకొత్తపేట బీసీ జనరల్, పైడిపలి బీసీ మహిళ, కిషనరావుపేట జనరల్ మహిళ, సంకెనపల్లి జనరల్ మహిళ, వెంకటాపూర్ జనరల్ స్థానాల ను కేటాయిస్తూ రిజర్వేషన్లు కరారు చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు కోర్టు అనుమతిం చక పోవడంతో పాత పద్ధతి ప్రకారం మొత్తం 50శాతం మించ కుండా ప్రభుత్వం రిజర్వేషన్ ప్రక్రియ ద్వారా పంచాయతీ ఎన్నికలకు వెళ్లేందుకు నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే, దీనిద్వారా బీసీస్థానాలు తగ్గడం తో కొంతమంది బీసీ ఆశావహు లు నిరాశకు గురయ్యారు.

## మహిళల ఆత్మగౌరవమే లక్ష్యంగా ఇందిరమ్మ చీరల పంపిణి

**-ధర్మారం మండలంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 24 :** ధర్మపురి నియోజకవర్గం లోని ధర్మారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం మండలంలోని అర్హులైన మహి ళలకు ఇందిరమ్మ మహిళాశక్తి చీరలను రాష్ట్రసాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మహిళల ఆత్మగౌరవాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం చీరల పంపిని కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని తెలిపారు. అర్హులైన 18 సంవత్సరాలు పైబడిన మహిళా సోదరీమణులందరికి ఇందిరమ్మ చీరలు పంపిణి చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా, మండల అధికారులు, నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నటుడు ధర్మేంద్ర మృతి తీరనిలోటు

**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 24 :** ప్రముఖ జాతీయ హిందీ చలన చిత్ర నటుడు, పద్మభూషణ్ ధర్మేంద్ర మృతి జాతీయ కళా రంగానికి తీరని లోటని కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు అన్నారు. షోలే చిత్రంతో ప్రపంచ చిత్ర రంగానికి పరిచయమై షోలే చిత్రాన్ని ప్రపంచ పుటల్లో ఎప్పటికీ చెరగని ముద్రగా స్థిరంగా ఉందని, ధర్మేంద్ర మృతి పట్ల సంస్థ సభ్యులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కవులు, కవయిత్రులు అయిత అనిత, మద్దెల సరోజన, లక్కరాజు శ్రీలక్ష్మీ, కటుకం కవిత, మద్దెల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు వరం ఇందిరమ్మ మహిళా శక్తి పథకం



**చురకలు విలేఖరి, పెగడపల్లి నవంబర్ 24 :** మహిళలకు వరం ఇందిరమ్మ మహిళా శక్తి పథకమని మహిళల అభ్యున్నతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద చీరల పంపిణీ కార్యక్రమాన్ని మండల అధికారులతో కలిసి ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో కోటి మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని, ఇందిరమ్మ మహిళా శక్తి పథకంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో మహిళా సంఘాలను ప్రోత్సహిస్తూ, సంఘాల అభివృద్ధి కోసం మండల సమాఖ్యలకు ఆర్టీసీ బస్సులను మంజూరు చేయడం జరిగిందని, సోలార్ ప్రాజెక్టులు పెట్టించడం, మహిళా సంఘాలకు వడ్డీ మాఫీ చేయడం, పెట్రోలు బంకుల నిర్వహణకు ప్రోత్సహించడం, ఇందిరా క్రాంతి పేరుతో హోటల్లు నడిపించే విధంగా ప్రోత్సహిస్తూ మహిళలను మహారాణులను చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఆనంద్ కుమార్, ఎంపీడీఓ ప్రేమ్ సాగర్, ఐకెపి ఎపిఎం రవి వర్మ, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఐకెపి సీసీలు స్వామి, రాము, తిరుపతి, వీఓఎలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చాట్ల విజయభాస్కర్, బందారి శ్రీనివాస్, కదారి తిరుపతి, ఐలేని వంశీధర్ రావు, ఇస్లావత్ రవి నాయక్, మందపల్లి అంజయ్య, ముదిగంటి పవన్ రెడ్డి, బాలసాని శ్రీనివాస్, ముంజ మహిపాల్ గౌడ్, మల్యాల ఎల్లయ్య, తదితర నాయకులు, మహిళలు, పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**చురకలు విలేకరి,ఎండపల్లి, నవంబర్ 24 :** ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. ఎండపెల్లి మండలం కేంద్రంలోని గుల్లకోట గ్రామంల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా,వేగంగా ధాన్యం కొనుగోలు చర్యలు చేపట్టాలని బాధ్యులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం స్వీకరణ, తూకం విధానం, 17 శాతం తేమ శాతం నిర్వహణ, కేంద్రాల వద్ద వసతులు తదితర అంశాలను ఆయన పరిశీలించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమశాతం తప్పనిసరిగా పరీక్షించి,నాణ్యత ప్రమాణాలు అనుగుణంగా కొనుగోళ్లు చేయాలని కలెక్టర్ సూచించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్లస్టర్ అధికారులు తమ పరిధిలోని కేంద్రాల్లో బరువు యంత్రాల నిర్వహణ, కొనుగోలు ప్రక్రియపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో రఘువరన్, తహసీల్దార్ ఎర్ల అనిల్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కమీషన్ల కోసమే చెక్ డ్యాములు

**-చెక్ డ్యాముల నిర్మాణంపై సమగ్ర విచారణ చేయాలి**
**-కేంద్ర హోమ్ శాఖా సహాయ మంత్రి బండి సంజయ్**



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)** గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన చెక్ డ్యాముల్లో ప్రణాళిక లేదని, నాణ్యత లేకుండానే కమిషన్ల కోసం చెక్ డ్యాములు నిర్మించారని రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ విషయమై సమగ్ర విచారణ చేయాలని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేసారు. సోమవారం హుజురాబాద్ పర్యటనకు వచ్చిన అయన స్థానిక ప్రాంతీయ వైద్యశాల ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. చెక్ డ్యాములు ప్రజల కోసం, రైతుల కోసం కట్టలేదని, కేవలం కమిషన్ల కోసం, కాంట్రాక్టర్లకు లబ్ది చేకూర్చేందుకు కట్టారని అయన ఆరోపించారు. సర్పంచులకు ఇప్పటి వరకు బిల్లులు రాలేదని, కానీ చెక్ డ్యాముల కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించారని అయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బి ఆర్ ఎస్ పోస్టింగులు కావాలని, కాంగ్రెస్ వాళ్లకు డబ్బులు కావాలని అయన ఎద్దేవా చేసారు. బి ఆర్ ఎస్ అవినీతిలో కాంగ్రెస్ భాగస్వామ్యం అయిందన్నారు. చాలాచోట్ల చెక్ డ్యాములు కూలిపోయాయని, కాంట్రాక్టర్లా? అధికారులా? ఎవరిపై చర్యలు తీసుకుంటారని అయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటె.. ఆలోచన ఉంటె చెక్ డ్యాములపై సమగ్ర విచారణ జరపాలని, అధికారులు, కాంట్రాక్టర్ల నుండి డబ్బులు రికవరీ చేయాలని అయన అన్నారు. డబ్బులు ఇచ్చుకో కాంట్రాక్ట్ పుచ్చుకో అన్న విధంగా కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పాలన ఉందన్నారు. జమ్మికుంటలో స్టేడియం నిర్మాణం కోసం రూ 10 కోట్లు మంజూరు చేస్తామని, రైల్వే స్టేషన్ ఆధునీకరణ కూడా చేస్తామని, ఉప్పల్ ఆర్ ఓ బి పనులు వేగంగా జరుగుతున్నాయని బండి సంజయ్ వెల్లడించారు.

# హత్యా కేసును ఛేదించిన పోలీసులు



**చురకలు క్రైమ్, నవంబర్, 24 :** కరీంనగర్ రురల్ ఇటీవల మొగ్దుంపుర్ గ్రామ శివారులోని ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికుడు సూరజ్ కుంభార్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కరీంనగర్ రురల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు వివరాల్లోకి వెళితే సూరజ్ కుంభార్ ఒడిశా రాష్ట్రము జర్సుగూడ జిల్లా కి చెందినవాడు కొన్ని రోజుల క్రితం తన మిత్రులైన దుర్గ గార్డియా మరికొందరి తో కలిసి కరీంనగర్ రురల్ మండలం లోని మొగ్దుంపుర్ గ్రామం లోని ఇటుక బట్టీలలో పనిచేయుటకై వచ్చినాడు, ఇట్టి క్రమంలోనే తన సన్నిహితుడైన దుర్గ గార్డియా అదే ఇటుక బట్టీలో పని చేస్తున్న ఒక స్త్రీ తో చనువుగా ఉంటూ రాత్రి సమయం లో స్త్రీ తో కలిసి మద్యం సేవిస్తుండగా సూరజ్ కుంభార్ తరచు వచ్చి చూస్తున్నాడని కోపోద్రిక్తుడై అర్ధ రాత్రి సూరజ్ కుంభార్ ఉన్న గది లోకి వెళ్లి సూరజ్ ను కొట్టగా క్రింద పడిన సూరజ్ ను ఇష్టానుసారంగా ఛాతి, కడుపు మరియు పొత్తికడుపు లో బలంగా తన్నినందున అట్టి దెబ్బలతో సూరజ్ అక్కడే పడిపోయి ఉండగా మరుసటి రోజు ఏమి తెలియనట్లు మిగతా పని వారితో వచ్చి చూసేసరికి సూరజ్ కింద పడి ఉండగా వెంటనే ఇటుక బట్టీల యజమాని వచ్చి చూసి 108 అంబులెన్స్ కు ఫోన్ చేయగా వారు వచ్చి సూరజ్ కుంబార్ ను చూసి అప్పటికే చనిపోయినాడు అని తెలుపగా దుర్గా గార్డియ ఏమీ తెలియనట్లుగా ఉండి సహజంగానే బాగా మద్యం సేవించి తిండి తినక చనిపోయినట్లు ఉన్నాడని ఇక్కడ ఉంటే ప్రమాదమని వెంటనే యజమానితో శవాను వారి ఇంటికి తీసుకుపోతామని చెప్పగా యజమాని ఒక అంబులెన్స్ మాట్లాడగా అందులో తీసుకొని సర్ దుర్గా గార్డియ తోపాటు కేదార్ పాద్ హాలో వ్యక్తులు కలిసి సూరజ్ శవమును తీసుకొని ఒడిశాకు వెళ్లగా, అతని కుటుంబ సభ్యులు చూసి సూరజ్ సహజంగా చనిపోలేదని ఎవరో చంపి ఉంటారని అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు శవమును పోస్టుమార్టం చేయించగా సూరజ్ తన శరీరం లోపలి భాగంలో బలంగా గాయాలు తగిలి చనిపోయినట్లు తెలుపగా అక్కడి పోలీసులు కేసు నమోదు చేసి కరీంనగర్ కు ట్రాన్స్ఫర్ చేయగా మేము మరల కేసు నమోదు చేసి విచారణ జరుపగా దుర్గా గార్డియ గురించి వెతుకగా ఈరోజు బొమ్మకల్ గ్రామం లోని గుంటూరుపల్లి వద్ద పోలీసులు దుర్గా గార్డియా ను పట్టుకొనగా అతడు తను కొట్టిన దెబ్బల వల్లనే సూరజ్ చనిపోయినట్లు నేరం ఒప్పుకున్నాడు, ఆపై తదుపరి చర్య నిమిత్తం నిందితుడిని రిమాండ్ కొరకు కోర్టుకు పంపనైనది, ఇట్టి సమావేశంలో ఎస్ ఐ నరేష్, అంజద్ లు పాల్గొన్నారు అని కరీంనగర్ రూరల్ సి.ఐ ఏ. నిరంజన్ రెడ్డి గారు తెలిపారు.

## నేడు హుజురాబాద్ నియోజకవర్గానికి

# మాజీ మంత్రి హరీష్‌రావు

**-తనుగుల చెక్ డ్యామ్ సందర్శన**
**-ఇటీవల చెక్ డ్యామ్ను పేల్చేసిన దుండగులు**



**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)** మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గం పర్యటించనున్నారు. హరీష్ రావు తో పాటు స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్యే వి సతీష్ కుమార్, రసమయి బాలకిషన్, సుంకే రవిశంకర్ తదితరులు హరీష్ రావు వెంట పర్యటించనున్నారు. ఇటీవల గుర్తుతెలియని దుండగులు తనుగుల గుంపుల గ్రామాల మధ్య ఉన్న చెక్ డ్యామును పేల్చి వేశారు. దీంతో చెక్ డ్యామ్ పూర్తిగా దెబ్బ తిన్నది. తద్వారా రైతులకు నష్టం వాటిల్లింది. ఇసుక మాఫియానే చెక్ డ్యాం పేల్చివేసినట్లు అనుమానిస్తున్నారు. ఈ విషయమై ఇప్పటికే నీటిపారుదల శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి హరీష్ రావు నియోజకవర్గంలో పర్యటిస్తుండడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.

# విద్య, వైద్య రంగాల అభివృద్ధికి కృషి

**-కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 24 :** హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కొన్ని నిధులు మంజూరు చేసిందని రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి పూర్తి చేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణ పరిధిలోని కేసీక్యాంపులో మహాత్మా జ్యోతి భా పూలే పాఠశాలలో రూ.35 లక్షలతో రెండు అదనపు తరగతుల నిర్మాణానికి ప్రణవ్ భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యారంగ విషయంలో సమస్యలు తన దృష్టికి రాగానే ఎస్డిఎఫ్ నిధుల నుండి కోటి రూపాయల నిధుల విడుదలకు కృషి చేశామని, విద్యార్థులకు కాస్మోటిక్స్ చార్జీలు పెంచామని తెలిపారు. ప్రజా పాలనలో ఒక్కొక్కటిగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, నైపుణ్యం కోసం ఐటీఐ(ఏటీసి) మంజూరు చేయించామని అన్నారు. అలాగే వైద్య పరంగా హుజురాబాద్, జమ్మికుంట ఆసుపత్రులకు కు రూ.15లక్షలు, రూ.30 లక్షల నిధులు మంజూరుకు కృషి చేశామని వెల్లడించారు. ఇంకా సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

